# నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికాం ఎంప్లాయీస్ - బి.ఎస్.ఎన్.ఎల్.

(రిజిష్టర్ నెం. 4906,తేది.17-09-2001 )

తెలంగాణ సర్కిల్ బ్రాంచ్,

డోర్ నెం. 3-4-1013/9, టెలికం హౌస్, హైదరాబాద్ - 500 027. సెల్. 9440064440


సర్క్యులర్ నెం.15/2022 తేది.07-12-2022

**డియర్ కామ్రేడ్స్,**

## క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలతో..

3వ వేతన సవరణపై ఈ మధ్యలో రెండు సమావేశాలు జరిగినవి. మొదటిది 28-11-2022న జరిగినది. దానిలో మేనేజ్‌మెంట్ స్కేల్స్‌ను తయారు చేసి కమిటీ మెంబర్లకు ఇచ్చినది. సాధ్యమైనంత వరకు స్టాగ్నేషన్‌లు తగ్గించామని చెప్పి మినిమం స్కేల్ 17100 మ్యాగ్జిమం 31000 లుగా చేసి చూపించారు. అది సరికాదని ఎన్.ఎఫ్.టి.ఇ. తెలియచేసి, మినిమం 19000 లుగా వుండాలని చెప్పగా దాని ఆధారంగా స్కేల్స్‌ను తయారు చేసి మీటింగ్‌లోనే సభ్యులకు ఇచ్చి స్టాగ్నేషన్‌లు చాలా తగ్గుతాయని చెప్పారు. స్టాఫ్‌సైడ్ వారు చర్చించుకొని 22-12-2022 న చర్చలకు రావాలని చెప్పారు. కాని సి.ఎం.డి. గారు కలుగజేసుకొని తొందరలో స్కేల్స్‌ను నిర్ణయించాలని చైర్మన్ గారికి చెప్పగా సమావేశము 2-12-2022 న జరుపటానికి నిర్ణయించారు. దాని విధంగా 2-12-2022 న సమావేశము జరిగింది. ఈ మధ్యలో ఎన్.ఎఫ్.టి.ఇ. సుదీర్ఘంగ, వారిచ్చిన స్కేల్స్‌ను పరిశీలించి, అవి 0% ఫిట్‌మెంట్‌తో నిర్ణయించారు అని తెలిసి చాల స్కేల్స్‌లో స్టాగ్నేషన్లు వస్తున్నాయని మేనేజ్‌మెంట్‌కు తెలియచేస్తూ, 0% ఫిట్‌మెంట్ తమకు సమ్మతము కాదని రెండు యూనియన్లు కరాకండిగా చెప్పి 5% ఫిట్‌మెంట్ తో పేక్ రివిజన్ జరపాలని తెలియజేసారు. మేనేజ్‌మెంట్ తేది. 28-11-2022 న ఇచ్చిన స్కేల్స్‌పై 5% ఫిట్‌మెంట్‌తో కూడా స్టాగ్నేషన్‌లు పూర్తిగా పోవని సమావేశములో ఉదాహరణలతో తెలియజేశారు. దీనిపై సుదీర్ఘమైన చర్చ జరిగింది. అప్పుడు పేక్ కమిటీ చైర్మన్ గారు కలుగచేసుకొని స్టాగ్నేషన్‌లు లేకుండా 5% ఫిట్‌మెంట్‌తో క్రొత్తగా స్కేల్స్‌ను తయారు చేయాలని సూచించారు. కావున రెండు యూనియన్లు పి.జి.ఎం. (ఎస్.ఆర్.)తో చర్చించి నిర్ణయించిన తరువాత తదుపరి సమావేశము జరుగును అని చెప్పారు. అదే విధంగా అలవెన్సులు కూడా అదే దామాషాలో నిర్ణయించాలని సూచించారు.

సమావేశము తరువాత రెండు యూనియన్‌ల నాయకులు చర్చించుకొని ఎన్.ఎఫ్.టి.ఇ/ బి.ఎస్.ఎన్.ఎల్.ఇ.యు.లు కలిసి 3వ పేక్ రివిజన్‌ను 5% ఫిట్‌మెంట్‌తో (స్టాగ్నేషన్‌లు లేకుండా) సాధించుకుందామని నిర్ణయానికి వచ్చారు. ఇది మంచి పరిణామముగా గుర్తించాలి. దీనిపై అనవసర రాద్ధాంతాలు చేయవద్దని మనవి.

1) తేది. 04-11-2022న సంగారెడ్డి జిల్లా యూనియన్ విజయోత్సవ సభ ఘణంగా జి.ఎం. ఆఫీస్ అవరణలో జరిగింది. ముందుగా ఎన్.ఎఫ్.టి.ఇ. జెండాను కా॥ అబ్దుల్ రషీద్ జిల్లా అధ్యక్షులుగారు ఎగుర వేసి సభను ప్రారంభించారు. జిల్లా నలుమూలల నుండి అధిక సంఖ్యలో సభ్యులు హాజరైనారు. స॥కా॥, కా॥ వి.కె. ముత్తు హెచ్.టి.డి. జిల్లా కార్యదర్శి, కా॥ అంజనేయులు మహబూబ్‌నగర్ జిల్లా కార్యదర్శి, సర్కిల్ కార్యవర్గ సభ్యులు, సీనియర్ నాయకులు ఈ సభకు హాజరై ప్రసంగించారు. కా॥ దనుంజయరావు జిల్లా కార్యదర్శి గారు మాట్లాడుతు జిల్లా విజయాన్ని కా॥ పరుశురాములు (మాజీ డి.ఎస్) గారికి అంకితమిస్తున్నామని చెప్పారు. విజయానికి సహాయ సహకారాలు అందించిన వారందరికి కృతజ్ఞతలు చెప్పుతు అందరిని శాలువలతో సత్కరించారు. అదే విధంగా పటాన్‌చెరువు రిటైర్డ్ అసోసియేషన్ బ్రాంచి వారు అతిధులను శాలువలతో సత్కరించారు. కా॥ దనుంజయరావు గారి వందన సమర్పణతో సభ ముగిసింది.

2) తేది. 05-11-2022 సర్కిల్ ఆఫీసు జిల్లా బ్రాంచి కార్యవర్గ సమావేశము కా॥ జి.కె. హనుమంతరావు గారి అధ్యక్షతన స.యూనియన్ ఆఫీసులో జరిగినది కా॥ గీత జిల్లా కార్యదర్శి గారు 9వ ఎం.వి.లో సర్కిల్ ఆఫీసు విజయానికి సహకరించి వారందరికి కృతజ్ఞతలు తెలియచేసారు. ఈ సమావేశానికి స.కా, స.ఉ, జిల్లా కార్యవర్గ సభ్యులందరు హాజరైనారు. ముఖ్యంగా

ఆన్‌లైన్ అటెండెన్స్‌లోని ఇబ్బందులు, వేజ్ రివిజన్ పై సభ్యులు తమ అభిప్రాయములు తెలియచేశారు. జీ॥కా॥ మరియు స॥కా॥ గార్లు అన్ని వివరణలు ఇచ్చారు. కా॥ హనుమంత రావు గారి కృతజ్ఞతలతో సమావేశము ముగిసింది.

3) తేది. 06-01-2022 న సర్కిల్ యూనియన్ ఆఫీసులో కా॥ సునితా గారి అధ్యక్షతన జిల్లా కార్యదర్శుల సమావేశము జరిగింది. అన్ని జిల్లాల కార్యదర్శులు హైదరాబాద్‌లో నున్న కార్యవర్గ సభ్యులు హాజరైనారు. స॥కా॥ మాట్లాడుతు 9వ ఎం.వి.లో రాష్ట్ర, దేశంలోని ఓటింగ్ సరళిని వివరించారు. అదే విధంగా బి.ఎ. లెవల్‌లో కౌన్సిల్‌ను ఏర్పాటు చేయుట, యూనియన్ ఆఫీసు గూర్చి, వివరాలు తెలియజేస్తూ, 9వ మెంబర్ షిప్ వెరిఫికేషన్‌లో సహకరించిన, కా॥ దుర్గారావు, డి.ఎస్. ఖమ్మం, కా॥ ఎన్. వెంకటేశ్వర్లు మాజీ ఎ.సి.ఎస్.లకు కృతజ్ఞతలు తెలియజేశారు. అదే విధంగా జిల్లా కార్యదర్శులకు కూడా అభినందనలు తెలియజేశారు. గెలువని జిల్లాల వారు నిరుత్సాహ పడవద్దని ఓటమికి సర్కిల్ కార్యదర్శి బాధ్యత వహిస్తారని చెప్పడం జరిగింది. అందరు జిల్లా కార్యదర్శులు ఆర్గనైజేషన్ మరియు పెండింగ్‌లో ఉన్న సమస్యలపై వివరాలు తెలియజేశారు. కొందరు కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ, సర్కిల్ యూనియన్‌కు సలహాలు ఇచ్చారు. ఈ సమావేశానికి హాజరైన వారందరికి కా॥ సాలమెన్ (సర్కిల్ ఆఫీస్) గారు భోజన సదుపాయం కల్పించారు వారికి ధన్యవాదములు. జిల్లా కార్యదర్శులు లేవనెత్తిన సమస్యలకు సర్కిల్ కార్యదర్శి గారు సమాధానం ఇచ్చి వందన సమర్పణతో సమావేశం ముగిసింది.

4) బి.ఎస్.ఎన్.ఎల్. భవన్ బ్రాంచి సమావేశము తేది. 14-11-2022 న హెచ్.టి.డి. యూనియన్ ఆఫీసులో కా॥ పరంజ్యోతి గారి అధ్యక్షతన జరిగింది. మన రాష్ట్ర అధ్యక్షులు ఈ బ్రాంచికి కార్యదర్శిగా యున్నారు. వారు ముందుగా హెచ్.టి.డి. 9వ మెంబర్‌షిప్ వెరిఫికేషన్‌లో విజయం సాధించడానికి సహకరించిన వారందరికి పేరు పేరున ధన్యవాదములు తెలిపారు. ఈ సమావేశానికి సర్కిల్ కార్యదర్శి, కా॥ వి.కె. ముత్తు, జిల్లా కార్యదర్శి హైదరాబాద్ మరియు సర్కిల్, జిల్లా కార్యవర్గ సభ్యులు హాజరై ప్రసంగించారు. కా॥ బి. సికిందర్ కుమారు జె.ఎస్.ఎ. గారు బ్రాంచి అధ్యక్షులుగా, కా॥ కార్తికా రాణి ఎ.టి.టి. మరియు కా॥ ఏ. లక్ష్మి గార్లు ఉపాధ్యక్షులుగా ఖాళీగా వున్న పదవులలో ఏకగ్రీవంగా ఎన్నికైనారు. వారికి సర్కిల్ యూనియన్ శుభాభివందనములు తెలియజేస్తుంది. కా॥ లక్ష్మయ్య గారి వందన సమర్పణతో సమావేశం ముగిసింది.

5) ఎ.టి.టి. నుండి టి.టి. ప్రమోషన్ కొరకు పరీక్ష ఏప్రిల్ 2023లో జరుపగలమని కార్పోరేట్ ఆఫీస్ తెలిపింది.

6) ఎన్.ఎఫ్.పి.టి.ఇ. / ఎన్.ఎఫ్.టి.ఇ ఆవిర్భవించి 24-11-2022 నాటికి 68 సం॥లు పూర్తి అయినది. ఇప్పుడు 69వ సంవత్సరములోనికి అడుగుపెట్టినాము. ఈ సందర్భముగా హైదరాబాద్, కరీంనగర్ జిల్లాలో ఎన్.ఎఫ్.టి.ఇ. జెండాను ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.

7) ఆన్‌లైన్ అటెండెన్స్‌ను ఇప్పుడు ఇ.ఆర్.పి.తో లింక్ చేశారు. దీనిలో నున్న ఇబ్బందులను కార్పోరేట్ అధికారులతో మన నాయకులు చర్చించుచున్నారు. కాని మనము అనుకున్నంత పురోగతి లేదు.

8) పెన్షన్ రివిజన్‌పై డాట్ స్పందిస్తూ, బి.ఎస్.ఎన్.ఎల్.లో వున్న ఎగ్జిక్యూటివ్ / నాన్ ఎగ్జిక్యూటివ్‌ల వివరాలు అడిగింది. మరియు వేజ్ రివిజన్ తరువాతే పెన్షన్ రివిజన్ జరుగునని సూచనా ప్రాయంగా, తేది. 17-11-2022న తెలియజేసింది.

9) వరంగల్ బి.ఎ. మినహా అన్ని బి.ఎ.ల మరియు సర్కిల్ కౌన్సిల్లు పూర్తి చేసి పంపించడం జరిగింది.

***విప్లవాభివందనములతో...***

(వి. రాజమౌళి)
సర్కిల్ కార్యదర్శి,
తెలంగాణ సర్కిల్, హైదరాబాద్.

ఎన్.ఎఫ్.టి.ఇ. జిందాబాద్ - కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి - లాంగ్ లివ్ బి.ఎస్.ఎన్.ఎల్.